# ఆదిలాబాద్-మంచిర్యాల



# సూర్య

www.suryaaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్



శుక్రవారం 18 అక్టోబర్ 2024 , పేజీలు 08


## మహర్షి వాల్మీకి ఆదికవిగా అందరికీ ఆదర్శనీయం

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల ప్రతినిధి,17అక్టోబర్, సూర్య మేజర్ న్యూస్ :**

రామాయణ మహాకావ్యం రూపకర్తగా, ఆదికవిగా అందరికీ సుపరిచితుడైన మహర్షి వాల్మీకి మనిషి తలుచుకుంటే ఏమైనా సాధించగలడని నిరూపించారని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్తో కలిసి పాల్గొని మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో రాజు ఏ విధంగా పరిపాలించాలి, ప్రజలు ఏ విధంగా పరిపాలించబడాలి అనేది తెలుపడంతో పాటు కుటుంబ వ్యవస్థలో తల్లిదండ్రులు, పిల్లలు ఎలా మెదలాలి అనేది రామాయణ మహాకావ్యం ద్వారా వివరించారని తెలిపారు. తెలుగు సాహిత్యానికి వాల్మీకి చేసిన సేవలు మరువలేనివని, అటవీ తెగకు చెందిన బోయవానిగా జన్మించి రామాయణం మహా గ్రంథాన్ని 23 వేల శ్లోకాలతో,7 ఖండములతో ఆదికావ్యంగా పూర్తి చేసి మహర్షిగా మారారని అన్నారు. మహర్షి వాల్మీకి అందరికీ ఆదర్శప్రాయుడని, మహనీయులు చూపిన మార్గాన్ని అనుసరిస్తూ సత్ప్రవర్తనతో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి బి. వినోద్కుమార్, జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, వాల్మీకి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.





పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులను

## త్వరితగతిన పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**- అన్ని మండలాల తహసీల్దార్లతో సమావేశం**



4 లో

ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన

## వేగవంతంగా పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్**

ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం కలక్టరేట్ సమావేశ మందిరంలో ఎల్ఆర్ఎస్ పై సంబంధిత శాఖల అధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఇప్పటి వరకు పరిష్కరించిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు, మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేసేందుకు వీలుగా ఎక్కువ లాగిన్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. రెవెన్యూ, మున్సిపల్, నీటిపారుదల శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిశీలించాలని ఆదేశించారు. అధికారుల బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటించి దరఖాస్తుల పరిశీలన పారదర్శకంగా చేపట్టాలని సూచించారు. ఎప్పటికప్పుడు ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనకు సంబంధించి వివరాలను నమోదు చేసి, అధికారులకు అందజేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డీఆర్ఓ భుజంగ్ రావ్, నిర్మల్, భైంసా, ఖానాపూర్ మున్సిపల్ కమిషనర్లు రాజు, రాజేష్ కుమార్, మనోహర్ లు డీపీఓ శ్రీనివాస్, రెవెన్యూ, ఇరిగేషన్, పట్టణ ప్రణాళిక అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కొమురం భీమ్ వర్ధంతి

**- పోరాట యోధుడికి ఘనంగా నివాళుర్పించిన సీతక్క**

**- సాంప్రదాయ పద్ధతిలో పూజలు నిర్వహించిన మంత్రి సీతక్క**

**ఆదిలాబాదు,17అక్టోబర్,సూర్య మేజర్ న్యూస్**

పంచాయితి, గ్రామీణాభివృద్ధి శాఖ, మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క దనసరి అనసూయ మాట్లాడుతూ మన పోరాట యోధుడు,హక్కుల నేత,మనకు ఆత్మ గౌరవాన్ని ఆదివాసి జాతులకు అస్తిత్వాన్ని కలిగించినటువంటి మహా త్యాగం చేసినటువంటి కొమురంభీం యొక్క 84వ వర్ధంతి సందర్భంగా ఇక్కడికి వచ్చినటువంటి అందరికి రాంరాం తెలుపుతూ కొమురంభీం లేకపోతే మనమందరం ఇక్కడికి వచ్చేవారమే కాదని,వారి యొక్క పోరాటం,త్యాగ ఫలితంగా ఎక్కడో ఉన్న హేమన్ డార్ఫ్ ఈ ప్రాంతానికి వచ్చి , ఈ



ప్రాంత ప్రజల కష్టాలను,ఇబ్బందులను ఒక నివేదిక రూపంలో రిసెర్చ్ చేసి ఆనాటి ప్రభుత్వానికి అందిస్తే ... మిగితా.. 4లో

## చెకుముకి సైన్స్ సంబరాలను విజయవంతం చేయండి. జిల్లా పాలనాధికారి రాజర్షి షా

**తలమడుగు అక్టోబర్ 17 సూర్య మెజర్ న్యూస్:**

కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జనవిజ్ఞాన వేదిక నిర్వహించే చెకుముకి సైన్స్ సంబరాలు పోస్టర్ ను గురువారం రోజు కలెక్టర్ చేతుల మీదగా విడుదల చేశారు. కలెక్టర్ జన విజ్ఞాన వేదిక చేస్తున్న కృషిని అభినందించడం జరిగింది. ఈ సైన్స్ సంబరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఇందుకు ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు 8 ,9 ,10వ తరగతి ప్రతి విద్యార్థి చేత ఈ చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ రాయించేలా కృషి చేయవలసిందిగా కలెక్టర్ గారు తెలియజేశారు. పాఠశాల స్థాయి లో నవంబర్ 7వ తేదీన నిర్వహించడం జరుగుతుంది. 8 9 10 తరగతి ప్రతి విద్యార్థి ఈ పరీక్ష రాసేలా కృషి చేయాలని చెప్పి పాలనాధికారి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు చెలిమెల రాజేశ్వర్,జిల్లా గౌరవ అధ్యక్షులు సామ రామ్ రెడ్డి , ప్రకాష్ అధ్యక్షులు ఉమకంత్ ,ప్రధాన కార్యదర్శి ఉషన్న జిల్లా కోశాధికారి లింగారెడ్డి జిల్లా నాయకులు గంగన్న ,లింగన్న, శ్రీధర్ బాబు ,నాగరాజు, మెస్రం రాజు,రాష్ట్ర నాయకులు నూతల రవీందర్, రామచంద్రయ్య, లక్ష్మారెడ్డి, బి.ఎన్.రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సూర్య



## ఉత్పత్తి, ఉత్పాదకత పై సమీక్ష సమావేశం

**శ్రీరాంపూర్, అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్:**
డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ జి వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి గురువారం శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఏరియా బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత పై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.



శ్రీరాంపూర్ ఉపరితల గనిలోని వ్యూ పాయింట్‌ను వారు సందర్శించి, క్వారీలోనీ పని ప్రదేశాలను, కోల్ బెంచులను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా డైరెక్టర్ జి వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ,నిలువ ఉన్న బొగ్గును వీలైనంత త్వరగా వినియోగదారులకు రవాణా చేయాలని, అలాగే రక్షణతో నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని, లక్ష్యాల సాధనకు ప్రణాళికలు వేసుకుని ముందుకు వెళ్లాలని ఉపరితల గనులకు కావలసిన యంత్రలను, యంత్ర సామాగ్రిని సమకూర్చుకోవాలని సూచించారు. ఎప్పటికప్పుడు రక్షణ నియమాలను పాటిస్తూ సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను రక్షణతో సాధిస్తూ ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం సత్యనారాయణ , ప్రాజెక్ట్ ఆఫీసర్లు టి శ్రీనివాస్, ఏవీ రెడ్డి , ఏరియా ఇంజనీర్ చంద్రశేఖర్ రెడ్డి , పలువురు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## త్రుటిలో తప్పిన పెను ప్రమాదం

**కడెం,అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్ :**
కడెం మండలం పెద్దూర్ గ్రామ సమీపంలోని ప్రధాన రహదారిపై మంచిర్యాల నుండి నిర్మల్ వైపు వెళుతున్న టిఎస్19టిఏ5800 నెంబర్ గల ఆర్టీసీ బస్సు అధిక ప్రయాణికులతో వెళ్తుండగ గురువారం బస్సు వెనక టైరు భారీ శబ్దంతో పేలడంతో



ప్రయాణికులు భయభ్రాంతులకు గురయ్యారు. డ్రైవర్ అప్రమత్తంతో తృటీలో పెను ప్రమాదం తప్పిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. బస్సులో 65 సీట్లు ఉంటే పరిమితికి మించి దాదాపు 90 మందికి పైగ ప్రయాణికులతో వెళ్లడంతోనే ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. జన్నారం నుండి నిర్మల్ వైపు తక్కువ బస్సులు అందుబాటులో ఉండడంతోనే ఒక్క బస్సులోనే దాదాపు 100 మంది ప్రయాణం చేయాల్సిన పరిస్థితి వస్తుందని ప్రభుత్వం ఇప్పటికైన ఈ మార్గంలో బస్సుల సంఖ్య పెంచాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## జీవితంపై విరక్తి చెంది వ్యక్తి మృతి

**కడెం,అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్ :**
కడెం మండలంలోని అంబర్ పేట్ గ్రామానికి చెందిన బోలిశెట్టి శ్రీనివాస్ ( 34 ) సంవత్సరాల వయసు గల యువకుడు మద్యానికి బానిసై మద్యం మానలేక పోతున్నానని , జీవితం పై విరక్తి చెంది బుదవారం రోజున గుర్తు తెలియని మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడడంతో, కుటుంబీకులు నిర్మల్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా గురువారం రోజున చికిత్స పొందుతూ మృతి చెందినట్లు మృతుడి భార్య శిరీష ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కడెం ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి తెలిపారు.



# భూకబ్జా ఆరోపణలు అవాస్తవం

### - మాజీ మున్సిపల్ కౌన్సిలర్ జిలకర వాసు

**బెల్లంపల్లి, అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్:**
బెల్లంపల్లి పట్టణంలోని 8వ వార్డు శాంతిఖని బస్తిలో తాను భూకబ్జా చేసినట్లు బస్తీకి చెందిన జంగపల్లి శంకరమ్మ, ఆమె కొడుకు భిక్షపతిలు చేసిన ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదని మాజీ మున్సిపల్ కౌన్సిలర్ జిలకర వాసు తెలిపారు. గురువారం రోజున బెల్లంపల్లి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భూ కబ్జా చేసినట్లు వారు బెల్లంపల్లి టూ టౌన్ ఎస్సై కి తనపై ఫిర్యాదు చేశారని వాసు పేర్కొన్నారు. తన ఇంటిని ఆనుకొని ఉన్న దాదాపు పావు గుంట భూమిని బస్తికి చెందిన బస్పె ఎల్లయ్య, బస్పె లచ్చమ్మ ల వద్ద 35 ఏళ్ల క్రితం వెయ్యి రూపాయలకు కొనుగోలు చేసినట్లు వాసు తెలిపారు. ఇంటి వెనకాల ఉన్న ఇప్ప పొషం వద్ద 25 ఏళ్ల క్రితం శంకరమ్మ స్థలం కొనుక్కొని ఆ స్థలంలో ఇల్లు కట్టుకున్నారని వాసు పేర్కొన్నారు. తాను గతంలో కొనుక్కున్న స్థలంలో ఇల్లు కట్టుకుందామని ప్రయత్నిస్తుండగా తమ స్థలంలో పందిరి వేసి ఆ భూమినే శంకరమ్మ కబ్జా చేసిందన్నారు. ఈ విషయం పై శంకరమ్మ ను అడిగితే తన కూతురుకు పెళ్ళైందని మీ స్థలంలో వేసిన పందిరి తొలగిస్తాం ఏడాది తర్వాత అని అన్నారని వాసు పేర్కొన్నారు. తమ స్థలంలో వారు వేసిన పెళ్లి పందిరి నేటికీ



తొలగించ లేదన్నారు. పైగా తనపైనే కావాలని భూ కబ్జా చేసినట్లు ఆరోపణలు చేసి పోలీస్టేషన్‌లో కంప్లైంట్ ఇవ్వడం సరైంది కాదన్నారు. తనను వారు కావాలని జంగేపల్లి శంకరమ్మ ఆమె కొడుకు తాను వారి భూ కబ్జా చేశానని తన పై కావాలని రాజకీయంగా దెబ్బ తీసేందుకు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తన పై భూకబ్జా చేసినట్లు చేస్తున్న ఆరోపణలపై సాక్షా ఆధారాలతో శంకరమ్మ నిరూపిస్తే ముక్కు నేలకు రాస్తానని తన భూమి మొత్తం ఆమెకే ఇస్తానని వాసు సవాల్ విసిరారు. ఈ విషయంలో పోలీసు అధికారులు వాస్తవాలు తెలిలుసు కునేందుకు బస్తికి వచ్చి ప్రజల సమక్షంలో బస్తి పెద్దల సమక్షంలో విచారణ జరపాలని వాసు డిమాండ్ చేశారు.

### నస్పూర్ మున్సిపాలిటీలో
## వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

**శ్రీరాంపూర్, అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్:**
నస్పూర్ మున్సిపాలిటీ లో గురువారం వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను నిర్వహించినారు. కమిషనర్ చిట్యాల సతీష్ చైర్మన్ సురిమిళ్ళ వేణు కలిసి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసినారు.



ఈ కార్యక్రమంలో ఏఈ మధు , మున్సిపల్ స్టాఫ్, వార్డు ఆఫీసర్స్, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 57 రోజులకు స్వగ్రామానికి చేరుకున్న మృతదేహం

**జన్నారం, అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్ :**
జన్నారం మండలం చింతగూడ కు చెందిన సంపంగి రాయమల్లు (35) మృతదేహం 57 రోజులకు కుర్థిస్థాన్ దేశం నుండి గురువారం స్వగ్రామానికి చేరింది. ఆగస్టు 21న రోడ్డు ప్రమాదంలో డివైడర్ తో ఢీకొనడంతో తీవ్ర గాయాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులకు సమాచారం అందడంతో అప్పటినుంచి మృతదేహం రాక కోసం కుటుంబ సభ్యులు ఎదురుచూస్తున్నారు. మృతదేహాన్ని చూసిన కుటుంబ సభ్యులు బోరున విలపించారు. చింతగూడ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. రాయ మల్లు మృతదేహం స్వగ్రామానికి రావడానికి ఇరాక్ లో ఉన్న భక్తుల ఎల్ల స్వామితో పాటు ఈ గ్రామానికి చెందిన మరికొందరు కీలకపాత్ర పోషించినట్లు గ్రామ తాజా మాజీ ఎంపీటీసీ సుతారి వినయ్ కుమార్ తెలిపారు. రాయ మల్లు మృతదేహం అంబులెన్స్ లో గ్రామానికి వచ్చినట్లు సమాచారం అందడంతోనే గ్రామస్తులు తరలివచ్చారు. అందరితో కలిసి మెలిసి ఉన్న వ్యక్తి బతుకుతెరువు కోసం వెళ్లి శవమై ఇంటికి వచ్చావా అంటూ కన్నీరు పెట్టుకున్నారు.




## భీమ్ ఆశయాల సాధన కోసం కృషి చేయాలి

### -మాజీ ఎమ్మెల్యే మంత్రి సీతక్కతో మాట్లాడి ఆదివాసులకు కమిటీ హాల్ ఏర్పాటు చేస్తా - పోడు భూములకు పట్టాలు ఇప్పిస్తా ఆదివాసులకు మాజీ ఎమ్మెల్యే వరాల జల్లులు

**చింతలమానేపల్లి, అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్**
కుమ్రం భీం ఆశయాల సాధన కోసం నేటి ఆదివాసీ సమాజం, యువత కృషి చేయాలనీ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. కమ్రం భీమ్ వర్ధంతి సందర్భంగా చింతలమానేపల్లి మండల కేంద్రంలో గురువారం కొమురంభీం విగ్రహావిష్కరణ చేసిన మాజీ శాసనసభ్యులు కోనేరు కోనప్పతో పాటు ఆదివాసీ తుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు బుర్స పోశం, జిల్లా అధ్యక్షులు డబ్బా బాపు, కౌటాల మండల అధ్యక్షులు ఆత్రం సత్తయ్య, చింతల మానేపల్లి మండల అధ్యక్షులు గట్లే శంకర్, డీసీసీబీ చైర్మన్ కొమురం మంథయ్య, మాజీ సర్పంచ్ మేకల ప్రసాద్, మేకల ఫణిందర్, పూజారి కిష్టయ్య, మాజీ జడ్పీటీసీ డబ్బుల వెంకన్న, ఆదివాసీ కుల సంఘ నాయకులు విగ్రహం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప మాట్లాడుతూ ఆదివాసీల పొడు భూముల పట్టాలు ఇప్పిస్తాం. ఆదివాసులకు కమిటీ హాల్ ఏర్పాటు చేస్తాం. ఆదివాసి గూడులలో రోడ్ల సౌకర్యం కల్పిస్తాం. మంత్రి సీతక్క తో మాట్లాడి ఆదివాసులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే గా ఉన్నప్పుడే హామీలు ఇచ్చి నెరవేరని ఎమ్మెల్యేగా గుర్తింపు పొందిన కోనేరు కోనప్ప,మాజీ ఎమ్మెల్యే అయినప్పుడు చేయగలుగుతాడా అని జనాల్లో గుసగుస లాడుతుంది. ఆదివాసి సంఘ నాయకులు మాట్లాడుతూ మన ఆదివాసుల యొక్క అందరి ఐక్యత వల్లనే మన యొక్క హక్కులను మనం పొంద గలుగుతామన్నాం. అనాడు కొమురంభీం నిజాం ప్రభుత్వంకు వ్యతిరేకం ఉద్యమం చేసి ఎంతోమంది ఆదివాసీలకు తోడుగా ఉన్నారు. కొమురం భీం ఆదివాసీల యొక్క భూమి కోసం, నీటి కోసం, అడవి కోసం పోరాటం చెయ్యడం జరిగింది. ఆదివాసీ బిడ్డలు తమ యొక్క విద్య వల్లనే ఉద్యోగ అవకాశాలు, హక్కులను పొందగలరు. విద్యపరంగా మంచి అవకాశాలు పోంది దేశ అభివృద్ధికి ఆదివాసీలా అభివృద్ధికి తోడు ఉండాలని ప్రతి ఒక్కరూ భీంను ఆదర్శంగా తీసుకోని అయన చూపిన బాటలో నడవాలని పిలుపునిచ్చారు.



# విప్లవ వీరుడు కొమరం భీమ్ కు ఘన నివాళులు



**జన్నారం, అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్ :**

జల్ - జంగిల్ - జమీన్ అని నినదించి ఆదివాసీల హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసిన విప్లవ గిరిజన నాయకుడు కొమరం భీమ్ వర్ధంతి వేడుకలను గురువారం జన్నారం మండలంలో ఆదివాసీలు ఘనంగా జరుపుకున్నారు. జన్నారం మండలంలోని ఇంజన్ పల్లి చౌరస్తా వద్దగల కొమరం భీమ్ విగ్రహానికి ఆదివాసీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ వేడుకల్లో తుడుం దెబ్బ అధ్యక్షులు రాయి సిడం కాళీ, ఆత్రం నర్సింగరావు, రాయి సెంటర్ సార్ మేడ్ పూసం సోనేరావు, తుంరం లక్ష్మణ్, రాజ్ గోండ్ సేవా సమితి అధ్యక్షులు అడాయి హనుమంతరావు, పెంద్రం బారిక్ రావు, మర్సకోల వసంత, తొడసం గంగు పటేల్, పెందోర్ మాణిక్ పటేల్, కొంరం సోనేరావు, కొంరం అరుణ్ కుమార్, రామస్వామి పటేల్, మెస్రం కిషన్ రావు, తదితరులు ఉన్నారు.

### కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నివాళులు...

జన్నారం మండలం ఇంధన్ పల్లి చౌరస్తా వద్దగల ఆదివాసీల వీరుడు కొమరం భీం విగ్రహానికి మండల కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నివాళులర్పించిన వారిలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముజాఫర్ అలీ ఖాన్, పొనకల్ సహకార సంఘం అధ్యక్షులు అల్లం రవి, కాంగ్రెస్ జిల్లా మండల నాయకులు మామిడిపల్లి ఇందయ్య, సయ్యద్ ఇసాక్, ముత్యం సతీష్,



దుమాళ్ళ రమేష్, అల్లం వెంకటరాజం , కస్తూరి భూమన్న, దుర్గం లక్ష్మీనారాయణ, కానగంటి రాజన్న, దుమల్ల ప్రవీణ్, తదితరులు ఉన్నారు.

## ఘనంగా ఆదివాసి వీరుడు కొమరం భీమ్ వర్ధంతి

**మంచిర్యాల టౌన్,అక్టోబర్ 17,సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలుర వసతి గృహంలో ఆదివాసీ వీరుడు కొమరం భీమ్ 84వ వర్ధంతి కార్యక్రమాన్ని తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ విద్యార్థుల వేదిక రాష్ట్ర కార్యదర్శి చిప్పకుర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ నిజాం హయాంలో ఆదివాసి గిరిజన ప్రాంతాల్లోని భూమి మీద,అడవి మీద,నీటి మీద హక్కుల కోసం పోరాడిన గొప్ప వీరుడు కొమురం భీం అని కొనియాడారు. స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ ఆదివాసి గిరిజన తెగలకు విద్యా వైద్యం అందరిని ద్రాక్షగానే మారిందని అన్నారు. ఇప్పటికి గిరిజన గూడాల్లో సరైన



రవాణా సౌకర్యాలు లేక అనేకమంది అమాయక ఆదివాసి ప్రజలు ప్రాణాలు కోల్పోతున్న దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడిందని,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేకపోవడం వల్లనే గిరిజనులు,ఆదివాసీలు అభివృద్ధికి ఆమడ దూరంలోనే ఉన్నారని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఆదివాసి గిరిజనుల గ్రామాల పై సవతి తల్లి ప్రేమను విడనాడి అభివృద్ధి పదం వైపు నడిపించాలని, గిరిజన ఆదివాసి ప్రజలను అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా చేసి మహనీయుడు కొమురం భీమ్ ఆశయ సాధనకు పాటుపడాలని డిమాండ్ చేశారు.

### తలమడుగు కొమురం భీం విగ్రహానికి

## నివాళులర్పించిన ఆదివాసీలు

**తలమడుగు అక్టోబర్ 17 సూర్య మేజర్ న్యూస్:**

ఆదివాసీల స్వయం పాలన కోసం జల్ జంగల్ జమీన్ కోసం పోరాడిన ఆదివాసి గిరిజనుల ముద్దుబిడ్డ కొమురం భీమ్ 84 వ వర్ధంతిని గురువారం తలమడుగు మండల కేంద్రంలో పురస్కరించుకొని ఘనంగా నీవళ్ళు అర్పించరు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకుడు కుమ్ర జ్ఞానేశ్వర్ మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం కొమరం భీమ్ వర్ధంతి ని అధికారికంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించాలని అలాగే ఆదివాసీ చట్టాలను ఆదివాసీ ప్రాంతంలో



అమలు చేయాలని పీసా చట్టం 1/70 చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని, ఆదివాసీ మహిళపై హత్యాచారం జరిపిన దుండగుడిని ఊరితియ్యలనీ,ఐటీడీఏ ద్వారా ఆదివాసీ నిరోద్యోగులకు ఎజాన్సీ డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు కల్పించాలని , ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆదివాసి గిరిజన గ్రామాలకు కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తలమడుగు గ్రామ పటేల్ దూర్వా దర్ మ్మా, నీలగిరి అశోక్,మాజీ ఎంపీటీసీ చంటి, కడే స్వామి, నల్ల పద్మకర్ రెడ్డి, నెతుల గంగన్న, దూర్వా, నరేందర్, గోడం ప్రభాకర్, లింగన్న,నరేందర్, భీమ్ రావ్ ఆదివాసీ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



### జన్నారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని

## సందర్శించిన డీఎంహెచ్ఓ



**జన్నారం, అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం మంచిర్యాల డిఎం అండ్ హెచ్ ఓ హరీష్ రాజు ఆకస్మికంగా సందర్శించారు. ఆసుపత్రి ప్రాంగణంలో కలియతిరిగారు. ఆరోగ్య కేంద్రంలో గల రోగులు ఉండే గదులను పరిశీలించారు. రోగులతో ఇష్టా గోస్టి గా మాట్లాడారు. అనంతరం ఆసుపత్రి సిబ్బందితో మాట్లాడుతూ ఆసుపత్రిని ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. పరికరాలు, వ్యాక్సిన్లు భద్రపరిచే ఫ్రిడ్జ్‌ల,వాటి పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చిన పేషంట్లతో వివరాలు అడిగి సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. అనంతరం స్థానిక విలేకరులతో హరీష్ రాజు మాట్లాడుతూ రొటీన్ విజిట్‌లో భాగంగా జన్నారం ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించడం జరిగిందని జిల్లాలో సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు పాటిస్తున్నామన్నారు. డెంగ్యూ కేసులు తగ్గుముఖం పట్టాయి అన్నారు. జిల్లాలో మలేరియా వ్యాధులు అసలే లేవన్నారు. ఇప్పటివరకు జిల్లాలో ఒక్కటే చికెన్ గున్యా కేసు నమోదు అయిందని అన్నారు. అదేవిధంగా గర్భిణులకు ఎలాంటి సమస్యలు రాకుండా పరీక్షలు చేసి తమ సిబ్బంది వైద్యం చేస్తున్నారని, గర్భిణీలు ప్రభుత్వ ఆసుపత్రిలోనే డెలివరీ చేయించుకుంటే మంచిది అన్నారు. ఇప్పటికీ మండలంలో 10 సబ్ సెంటర్లు ఉండగా మరో నాలుగు సబ్ సెంటర్లు కామన్ పల్లి, కిష్టాపూర్, ధర్మారం,రోటి గూడలకు మంజూరైనట్లు తెలిపారు. ఆయన వెంట డిఎస్ఓ ఫైజా, డీయంఓ భుఖ్యా వెంకటేశ్వర్లు, స్థానిక వైద్యాధికారి ఉమాశ్రీలు ఉన్నారు.

### ఘనంగా మండలంలో

## కొముురం భీమ్ 84 వ వర్తంతి వేడుకలు



**బోథ్, అక్టోబర్ 17,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండల కేంద్రంలోని కొముురం భీమ్ విగ్రహం వద్ద ఆదివాసీ పులి కొముురం భీమ్ 84 వ వర్తంతి వేడుకలు ఘనంగా నిర్వహించి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ బోథ్ డివిజన్ అధ్యక్షులు దుర్వ విశ్వేశ్వర్ రావు ఉపాధ్యక్షులు కుర్మే రాజన్న మండల కమిటీ అధ్యక్షులు కనక అమృత్ రావు, కార్యదర్శి మండాడి రాము జిల్లా సలహాదారులు జిల్లా పంద్రం శంకర్ జిల్లా ఉపాధ్యక్షులు రామెల్లి భోజన్న ఎస్సై ఎల్ ప్రవీణ్, పట్నాపూర్ సర్మేడి ఆడేం భీంరావ్,ఉద్యోగ సంఘం నాయకులు తొడషం భూమన్న, మండాడి నాగోరావ్ రిటైర్డ్ ఉద్యోగులు కోవా వెంకట్ రావు, ఆదివాసీ నాయకులు కొడప విజయ్ గోడం జూగదిరావు మాడవి మనోహర్ వివిధ ఆదివాసీ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

### తిర్యాని మండలంలో

## కొనసాగుతున్న టీకాల ప్రక్రియ

**తిర్యాణి సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని కన్నెపల్లి, విజయనగరం గ్రామలలో ఆవులకు మరియు గేదెలకు ఉచ్చితంగ గాలి కుంటూ వ్యాది నివారణ టికల కార్యక్రమం నిర్వహించడం జరిగిందని పశు వైద్యాధికారి సాగర్




తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు 345 పశువులకు టికా లు వేయడం జరిగింది పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో పిఎసిఎస్ చైర్మన్ చుంచు శ్రీనివాస్ మాజీ సర్పంచ్ మమత, సిబ్బంది సురేష్, మనోహర్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులను

# త్వరితగతిన పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**- అన్ని మండలాల తహసీల్దార్లతో సమావేశం**

**నిర్మల్ అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్**

పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అన్ని మండలాల తహసీల్దార్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మండలాల్లో పెండింగ్ లో ఉన్న అన్ని రకాల దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న జిల్లా ప్రజావాణి, సీఎం ప్రజావాణి, పౌర సేవల గుర్తింపు పత్రాలకు సంబంధించిన వివరాలను తహసీల్దార్లను అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. దరఖాస్తుల పరిష్కరించిన తర్వాత



దరఖాస్తుదారులు పరిష్కారానికి సంబంధించిన వివరాలను తెలియజేయాలన్నారు. ఒకవేళ దరఖాస్తును రిజెక్ట్ చేసినట్లయితే దానికి సంబంధించిన కారణాలను రిమార్కుల విభాగంలో పొందుపరచాలన్నారు. వివాదాస్పద అంశాలతో కూడుకున్న భూ సమస్యల పరిష్కార విషయంలో అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి సమస్యను పారదర్శకంగా పరిష్కరించాలని తెలిపారు. ప్రజలకు అందించే పౌర సేవల గుర్తింపు పాత్రల జారీలో ఆలస్యం చేయకూడదన్నారు. కళ్యాణలక్ష్మి, షాదీముభారక్ దరఖాస్తులను వెంట వెంటనే పరిశీలించాలన్నారు. ఇప్పటికే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, త్వరలోనే అన్ని కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తామని తెలిపారు. తహసీల్దార్లు వరి కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డీఆర్ఓ భుజంగ్ రావ్, సీపీఓ జీవరత్నం, అన్ని మండలాల తహసీల్దార్లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


# ఘనంగా కొమురం భీమ్ వర్ధంతి

**- పోరాట యోధుడికి ఘనంగా నివాళుర్పించిన సీతక్క**

**- సాంప్రదాయ పద్ధతిలో పూజలు నిర్వహించిన మంత్రి సీతక్క**

మొదటి పేజీ తరువాయి...





నెహ్రూ ప్రభుత్వంలో అంబేద్కర్ ద్వారా రాజ్యాంగాన్ని రచింప జేసి , 5వ షెడ్యూల్ గాని, 1 / 70 గాని, ఐటిడిఎలు గాని, పేసా గాని ఇలా అనేక రకాల జీఓలు, చట్టాలకు రూపకల్పన జరగడానికి, పోడు భూముల చట్టం రావడానికి కొమురం భీమ్ పోరాటమే నాటి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలని సీతక్క అన్నారు. ఈ పోరాటలన్ని జల్ జంగిల్ జమీన్, నీళ్లు, నిధులు, నియామకాలు, మన హక్కుల కోసమేనని ఈ సందర్భంగా తెలిపారు. ఇంతకు ముందు ఐటిడిఎలు ఎంతో కళకళ లాడుతుండేవని, ఇప్పుడు నిధులు లేక నిర్వీర్యమవుతున్నాయని ఆన్నారు. ఇక్కడి సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్ళడం జరిగిందనీ వారు సానుకూలంగా స్పందించి త్వరలో సమావేశాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యా, వైద్యం పై ప్రత్యేక దృష్టి సారించి ఉద్యోగాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. 12 గ్రామాలు 350 కుటుంబాలకు త్వరలో ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం జరుగుతుందని త్వరగా సర్వే నిర్వహించి నివేదిక సమర్పించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రెను ఆదేశించారు. జోడేఘాట్, కొమురంభీం ప్రాజెక్టు టూరిజం ప్లేస్‌గా చారిత్రాత్మక ప్రాంతంగా తీర్చిదిద్దుతామని ఆన్నారు. జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ కొమురం భీమ్ ఆశయాలను కొనసాగించాలని, ఆయన అడుగు జాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఐటిడిఏ పిఓ ఖుష్బూ గుప్తా గోండు భాషలో మాట్లాడి ఐటీడీఏ ఆధ్వర్యంలో అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. అనంతరం ఎంపి., ఎమ్మెల్సీ, ఉమ్మడి జిల్లా శాసన సభ్యులు, తదితరులు మాట్లాడుతూ కొమురం భీమ్ పోరాటాలను, త్యాగాలను గుర్తు చేసుకొని వారి అడుగుజాడల్లో ప్రతీ ఒక్కరూ నడవాలని, అలాగే విద్య, వైద్యం, రహదారులు, సమస్యల పరిష్కారానికి తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని, సిఎం దృష్టికి తీసుకువెళతమని ఆన్నారు. అనంతరం కొమురం భీం పై రాసిన పాటను సీతక్క ఆవిష్కరించారు.



# పర్మిట్ రూంలో కుళ్లిపోయిన ఆహారం ఇచ్చారని మద్యం షాప్ ఎదుట మందు బాబుల ఆందోళన




**మందమర్రి టౌన్, అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్.**

మందు బాబులు బయట మద్యం సేవించకుండా మద్యం షాపుల పక్కన ఏర్పాటు చేసిన పర్మిట్ రూంలలోనే మద్యం సేవించే వెసులుబాటు రాష్ట్ర ప్రభుత్వం కల్పించింది. ఈ నేపథ్యంలో ఇదే అదునుగా భావించిన మద్యం దుకాణం యజమానులు పర్మిట్ రూం నిర్వాహకులతో కలిసి నిబంధనలకు విరుద్ధంగా కుళ్లిన ఆహారాన్ని అమ్ముతు మందు బాబులను నిలువునా ముంచుతున్నారనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. తాజాగా మద్యం పర్మిట్ రూంలో నాణ్యత లేని కుళ్లిన ఆహారాన్ని అమ్ముతున్నారని మందుబాబులు ఆందోళనకు దిగిన ఘటన గురువారం పట్టణంలో చోటు చేసుకుంది. పట్టణంలోని పాత బస్టాండ్ లోని కనకదుర్గా మద్యం దుకాణంలో పలువురు మందు బాబులు మద్యం కొనుగోలు చేసి పర్మిట్ రూంలో సేవించేందుకు వెళ్ళారు. ఈ క్రమంలో మందులోకి చికెన్ ఆర్డర్ చేయడంతో పర్మిట్ రూం నిర్వాహకులు చికెన్ అందించారు. చికెన్ ముక్క నుండి కుళ్లిన వాసన రావడంతో వినియోగదారులు పర్మిట్ రూం నిర్వాహకున్ని నిలదీశారు. రెండు మూడు రోజులుగా నిలువ ఉంచిన చికెన్ ను వినియోగదారులకు అమ్ముతున్నరని, నిలువ ఉంచిన చికెన్ కుళ్లి పోయి దుర్వాసన వస్తుందని మందు బాబులు ఆందోళన చేపట్టారు. దీనిపై పర్మిట్ దుకాణం నిర్వాహకులు చికెన్ కుళ్లి పోలేదని సమాధానం ఇవ్వడంతో ఆగ్రహించిన మందు బాబులు పర్మిట్ రూం నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మద్యం దుకాణం ఎదుట ఆందోళన చేపట్టారు. మద్యం దుకాణం పర్మిట్ రూంలో కుళ్లిన ఆహార పదార్థాలు అమ్ముతూ మందుబాబులను నిలువునా ముంచడమే కాకుండా వారి ఆరోగ్యంతో చెలగాట మాడుతున్నారని వెంటనే అధికారులు స్పందించి పర్మిట్ రూం నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. మందు బాబుల ఆందోళన సమాచారం అందుకున్న మున్సిపల్ అధికారులు కుళ్లిన ఆహారాన్ని పరిశీలించి నిర్వాహకునికి జరిమాన విధించారు.

**ఆహారాన్ని తనిఖీ నిర్వహించి**

**మున్సిపల్ శాఖ అధికారుల జరిమాన...**

పట్టణంలోని కనకదుర్గ వైన్ షాప్ పక్కనగల కుమార్ పర్మిట్ రూంలో నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను వినియోగదారులకు విక్రయిస్తున్నారని వచ్చిన ఫిర్యాదు మేరకు మున్సిపల్ సిబ్బంది తనిఖీ నిర్వహించి షాప్ యజమానికి రెండు వేల రూపాయల జరిమాన విధించారు. ఈ కార్యక్రమంలో సానిటరి ఇన్స్పెక్టర్ శ్యాంసుందర్, హెల్త్ అసిస్టెంట్ ఎండి సమీర్, ఇన్చార్జి మేనేజర్ పి కృష్ణ ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ బంగారు శ్రీనివాస్, శిరీష్, బిల్ కలెక్టర్ బూర్ల లింగయ్య, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# మహిళల ఆర్థిక స్వావలంబన దిశగా మహిళా శక్తి

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, 17అక్టోబర్, సూర్య మేజర్ న్యూస్ :**
మహిళల ఆర్థిక స్వావలంబన దిశగా ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా వివిధ వ్యాపార అంశాలలో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రోత్సహించడం జరుగుతుందని, ఈ క్రమంలో జిల్లాలో క్యాంటీన్లు, ఈవెంట్ మేనేజ్మెంట్ యూనిట్లను ఎంపిక చేసుకున్న లబ్ధిదారులకు సెప్టెంబర్ 19 నుండి 28వ తేదీ వరకు నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూరిజం %డ% హాస్పిటాలిటీ మేనజ్మెంట్-హైదరాబాద్లో అందించిన శిక్షణ పూర్తి చేసుకున్న వారికి గురువారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ధృవపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకంలో అనేక అంశాలను పొందుపరిచి మహిళలకు అవకాశం కల్పించడంతో పాటు రుణ సదుపాయాన్ని కల్పిస్తూ ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, డైరీ ఫార్మ్, కోళ్ళు, చేపల పెంపకం, మీ-సేవతో పాటు వివిధ యూనిట్ల స్థాపన కొరకు అవకాశం కల్పించడం జరుగుతుందని, ఈ నేపథ్యంలో జిల్లాలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల యూనిట్లను ఎంపిక చేసుకున్న లక్షెట్టిపేటకు చెందిన జమున, హాజీపూర్కు చెందిన జ్యోతి, ఈవెంట్ మేనేజ్మెంట్ను ఎంపిక చేసుకున్న హాజీపూర్ మండలం గుడిపేటకు చెందిన ధనలక్ష్మిలకు ధృవపత్రాలు అందజేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని అందిపుచ్చుకొని మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో కలెక్టరెట్‌లో ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

**నిర్మల్, అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్**
కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ పాల్గొని వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఈ దినం జాతి గుర్తుంచుకునే రోజు, రామాయణాన్ని రచించింది ఒక బోయ కులానికి చెందిన వాల్మీకి. మహర్షి ఇచ్చిన స్ఫూర్తితో అనేక మంది రచయితలుగా, కవులుగా మారారని అన్నారు. రామాయణం,



మహాభారతం సారాంశాలను ఈ తరం విద్యార్థులకు తెలియజేయాలనీ, ఇలాంటి గొప్ప వారి చరిత్రలను భవిష్యత్ తరాలకు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, ఎస్సీ సంక్షేమ అధికారి రాజేశ్వర్ గౌడ్, సిపిఓ జీవరత్నం, డిఎస్ఓ కిరణ్ కుమార్, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### బదిలీపై వెళ్లిన లైన్మెన్ ను

## సన్మానించిన గ్రామస్తులు



**సోన్, సూర్య అక్టోబర్17 మేజర్ న్యూస్:**
విద్యుత్ శాఖలో ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా మండలంలోని న్యూవెల్మల్ , న్యూ బొప్పారం గ్రామాలలో గత మూడు సంవత్సరాలకు పైగా లైన్మెన్ గా బాధ్యతలను నిర్వర్తించిన భీర్కుల గంగాధర్ ను ఇరు గ్రామాల ప్రజలు శాలువా పూలమాలతో ఘన వీడ్కోలు పలికారు. అలాగే న్యూ వెల్మల్ బొప్పారం గ్రామాలకు లైన్ మెన్ గా బదిలీపై వచ్చిన రేకులపల్లి గంగాధర్ కు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా న్యూ వెల్మల్ బొప్పారం గ్రామస్తులు మాట్లాడుతూ లైన్మెన్ గంగాధర్ సేవలు మరువ లేనివని, నిరంతరం విద్యుత్తు సరఫరాలో అంతరాయం లేకుండా చూసేవాడని ఈ సందర్భంగా వారి సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఇ విష్ణు ,వెంకయ్య శ్రీనివాస్ రెడ్డి, సతీష్, గంగాధర్ ,మల్లయ్య, రాచకొండ వినోద్, గడ్డం స్వామి, పెద్ద లక్ష్మన్, సి, గంగాధర్, భూమేష్,నాగయ్య, బాబు, ఇలియాస్,,సాగర్ , శ్రీనివాస్ ,టైగర్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

### అంగన్వాడీలకు

## పూర్తి వేతనం చెల్లించాలి

**నిర్మల్ అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్**
మినీ నుండి మెయిన్ అయినా అంగన్వాడీలకు పూర్తి వేతనం చెల్లించాలని కోరుతూ గురువారం నిర్మల్ పట్టణంలోని సీడీపీవోకు అంగన్వాడీలు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ.. గత ఐదు నెలల నుంచి ప్రమోషన్ పొందిన అంగన్వాడీ టీచర్లకు వేతనాలు చెల్లించడం లేదని అన్నారు. తక్షణమే వారికి వేతనాలు విడుదల చేయాలని కోరారు. ఇందులో జిల్లా ప్రధాన కార్యదర్శి లలిత, ఉపాధ్యక్షురాలు శైలజ,తదితరులు ఉన్నారు.



## కొమురంభీంకు నివాళి అర్పించిన నాయకులు

**ఉట్నూర్,అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్**



కొమురంభీం వర్ధంతి సందర్భంగా గురువారం ఉట్నూర్ మండలం వ్యాప్తంగా వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా వివిధ పార్టీల నాయకులు సంఘాల నాయకులు సాధారణ ప్రజలు కొమురం భీమ్ చిత్రపటానికి నివాళి అర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. కొమరం భీమ్ పోరాట ఫలితంగానే నేడు అందరికీ అభివృద్ధి ఫలాలు అందుతుందన్నారు. యువత కొమరం భీమ్ ను ఆదర్శంగా తీసుకుని జీవితంలో ఉన్నతంగా ఎదగాలన్నారు.

## కొమురంభీంకు నివాళి అర్పించిన ఎమ్మెల్యే

**ఉట్నూర్,అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్**
ఉట్నూరు మండల కేంద్రంలోని కొమురంభీం కాంప్లెక్స్ లో ఉన్న కొమురంభీమ్ విగ్రహానికి గురువారం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మభొజ్జు పటేల్ నివాళి అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జల్ జంగల్ జమీన్ అనే నిదానంతో



ఆదివాసుల ఆస్తిత్వం కోసం పోరాడిన కొమురం భీమ్ ను ఆదర్శంగా తీసుకొని ప్రతిఒక్కరూ తమ హక్కులను సాధించుకోవాలన్నారు. అలాగే వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. నాయకులూ పాల్గొన్నారు.

## ఐటిడిఎ కార్యాలయం ఎదురుగా అంగన్వాడీల ధర్నా

**ఉట్నూర్,అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్**
ఉట్నూర్ మండలకేంద్రంలోని ఐటిడిఏ కార్యాలయం ఎదురుగా గురువారం అంగన్వాడి కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా సిఐటియు నాయకుడు లింగాల చిన్నన్న మాట్లాడుతూ.. అంగన్వాడిలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు కార్మికుల పెయింటింగ్ వేతనాలను విడుదల చేయాలని అలాగే రాష్ట్రంలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ ఉపాధ్యాయ మరియు హెల్పర్ల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రత్నమాల, పద్మ, ముక్త తదితరులు పాల్గొన్నారు.



### ఐటీడీఏలో బ్యాక్ లాగ్ పోస్టులను

## గిరిజనులతో భర్తీ చేయాలి



**ఉట్నూర్,అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్**
రాష్ట్ర మంత్రి సీతక్క ఇటీవల రాష్ట్రంలో బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ చేస్తామని ప్రకటించడం అభినందనీయమని గిరిజన విద్యార్థుల సంఘం నాయకుడు జాదవ్ సోమేశ్ అన్నారు. గురువారం ఉట్నూరులో నిరుద్యోగ గిరిజన అభ్యర్థులతో కలిసి ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో చాలా ఏళ్లుగా బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ చేయలేదన్నారు. వాటిని వెంటనే చెయ్యాలని డిమాండ్ చేసారు. అలాగే ఏజెన్సీ ప్రాంతంలోని ఐటిడిఎల్లో దాదాపు రెండు వేలకు పైగా బ్యాక్లాగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వెంటనే గిరిజన అభ్యర్తులతో పోస్టులను భారతి చెయ్యాలని డిమాండ్ చేసారు.

## పోషకులకు పూలతో స్వాగతం పలికిన ఉపాధ్యాయులు

**ఉట్నూర్,అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్**
ఉట్నూర్ మండలం హస్నాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో గురువారం పోసకుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా దసరా సెలవుల తర్వాత పాఠశాలకు వచ్చిన విద్యార్థులకు వారితల్లితండ్రులకు ఉపాధ్యాయులు పూలమొక్కలు ఇచ్చిస్వాగతం పలికారు. ప్రధానోపాధ్యాయుడు మంగీలాల్ మాట్లాడుతూ.. పాఠశాలలో నాణ్యమైన అంది విద్య అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని పోషకులు వారి సహాయసహకారాలు అందించాలన్నారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సూర్య
శుక్రవారం 18 అక్టోబర్ 2024

## గ్రామీణాభివృద్ధి సంస్థ, సమాఖ్య సంఘాలు, డిసిఎంఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

### - నాణ్యత ప్రమాణాలు పాటించి వరి ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి - జిల్లా కలెక్టర్ అభిలాష

**నిర్మల్ అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్**

నాణ్యత ప్రమాణాలు పాటించి వరి ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం లోకేశ్వరం మండలం అబ్దుల్లాపూర్ గ్రామంలో గ్రామీణాభివృద్ధి సంస్థ, సమాఖ్య సంఘాలు, డిసిఎంఎస్ ఆధ్వర్యంలో



ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ తో కలిసి ఆమె సందర్శించారు. ధాన్యం నిల్వలను పరిశీలించి అధికారులకు కలెక్టర్ పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ మద్దతు ధరకే ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎం ఎస్ పి కంటే తక్కువకు కొనుగోలు చేయరాదన్నారు. రైతుల నుండి తక్కువ ధరకు కొనుగోళ్లు జరిపితే కేంద్రాల నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. వేయింగ్ మిషన్, ప్యాడి క్లీనర్, టార్పా లీన్, గన్ని బ్యాగులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని డిఎం సివిల్ సప్లయ్ వేణుగోపాల్ కు సూచించారు. ప్రతి బ్యాగ్ లో 40కేజీల 700 గ్రాముల ధాన్యం ఉండాలని, రైతులకు ఇబ్బందులు కలుగకుండా ప్రతి కేంద్రంలో త్రాగునీరు, టెంట్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి రైతు ఆధార్, బ్యాంక్ ఖాతా, పట్టా పాస్ బుక్ జిరాక్స్ కాపీలు, ఫోన్ నెంబర్ తప్పనిసరి అందజేయాలని అన్నారు. తేమ శాతం వివరాలపై రైతులకు పూర్తి అవగాహన కల్పించాలని, రెవెన్యూ, పౌర సరఫరాలు, వ్యవసాయ శాఖల అధికారులు కొనుగోలు కేంద్రాలను నిరంతరం పర్యవేక్షిస్తూ రిపోర్టులను అందజేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ విజయలక్ష్మి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, పౌర సరఫరాల శాఖ అధికారి కిరణ్ కుమార్, తహసీల్దార్ మోతిరాం, అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్

**నిర్మల్ ప్రతినిధి అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్**

లోకేశ్వరం మండలం అబ్దుల్లాపూర్ గ్రామంలో ఐకేపీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దొడ్డు రకపు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వరి కొనుగోలు ప్రక్రియను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. అనంతరం వారి ధాన్యం నిల్వ ఉంచే గోదాం ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఓ కిరణ్ కుమార్, రెవెన్యూ, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## మీ సేవ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కొత్తపల్లి సత్యనారాయణ

**మందమర్రి టౌన్, అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి పట్టణానికి చెందిన మీసేవ నిర్వాహకుడు, మంచిర్యాల జిల్లా మీసేవ జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు కొత్తపల్లి సత్యనారాయణ తెలంగాణ మీసేవ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం హైదరాబాద్ లోని అబిడ్స్ లో గల మీడియాప్లస్ ఆడిటోరియంలో నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర కమిటీ సత్యనారాయణ ను సన్మానించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణ మీ సేవ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు భైర శంకర్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అబ్దుల్ మొహీద్ లకు, ఫెడరేషన్ మిగతా కార్యవర్గ సభ్యులకు, రాష్ట్ర మీసేవ నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు







తెలియజేశారు. అంతేకాకుండా మంచిర్యాల జిల్లా నుండి మరొక్క మీ సేవ నిర్వాహకుడు కొంపల్లి సతీష్ కు రాష్ట్ర కార్య నిర్వాహక సభ్యుడిగా ఎన్నుకోవడం ద్వారా జిల్లా ప్రాతినిధ్యం మరింత పెరిగిందని, రాష్ట్ర మీసేవ నిర్వాహకుల అన్ని రకాల సమస్యలను తీర్చడానికి తనవంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. సత్యనారాయణ సేవలను గుర్తించి మీసేవ ఫెడరేషన్ రాష్ట్ర కార్య వర్గంలోకి తీసుకోవడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## పెండింగ్ ఫీజ్ రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

**మంచిర్యాల టౌన్, అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్.**

తెలంగాణలోని విద్యా సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయవలసిన పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని జిల్లా ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాల యాజమాన్యం అసోసియేషన్ సభ్యులు డిమాండ్ చేశారు. ఈ మేరకు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇచ్చిన ఆందోళన కార్యక్రమంలో భాగంగా గురువారం



జిల్లా కేంద్రంలోని ఐబి చౌరస్తాలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. అనంతరం మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ను కలిసి, ఫీజ్ రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదల చేసే విధంగా ప్రభుత్వంతో మాట్లాడి ఇప్పించాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ నేటి ఆందోళన కార్యక్రమాలను విజయవంతం చేసిన అసోసియేషన్ సభ్యులకు, అధ్యాపకులకు, విద్యార్థి సంఘాలకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో విస్తృత ఉపన్యాసం

**నిర్మల్ అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మల్ వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు " జీవ సాంకేతికశాస్త్రం -మానవ సంక్షేమం " అనే అంశంపై విస్తృత ఉపన్యాసం జరిగింది. ఈ కార్యక్రమానికి భైంసా



ప్రభుత్వ డిగ్రీ కళాశాల వృక్షశాస్త్ర అధ్యాపకులు డా వెల్మల మధు హాజరై,విద్యార్థులకు జీవసాంకేతికశాస్త్ర ఉపయోగం ద్వారా మానవులు సంక్షేమ ఫలాలను ఎలా అందుకోవాలో విద్యార్థులకు వివరించారు.

## ఆర్జీయూకేటీ ఇంచార్జి వీసీగా బాధ్యతలు స్వీకరించిన గోవర్ధన్

**నిర్మల్ ప్రతినిధి అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్**

ఆర్జీయూకేటీ బాసర ఇంచార్జి వీసీగా సీనియర్ ప్రొఫెసర్ ఏ గోవర్ధన్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిష్టాత్మకమైన ఆర్జీయూకేటీకి ఇంచార్జి వైస్ చాన్సలర్గా బాధ్యతలు స్వీకరించడం గౌరవంగా భావిస్తున్నానని



అన్నారు. అంతరం మాజీ విసి ప్రొఫెసర్ వెంకటరమణకు శాలువాతో సత్కరించారు. ఇందులో ఉన్నత విద్యా మండలి మాజీ చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి, ఉద్యోగులు భాస్కర్ రెడ్డి, హరికృష్ణ పాల్గొన్నారు.

## ఎంబీబీఎస్ సీటు పొందిన విద్యార్థికి ఘనంగా సన్మానం

**భైంసా టౌన్,అక్టోబర్ 17,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణానికి చెందిన దవ్వే గంగాధర్ కూతురు సమైక్య నీట్ పరీక్షలో 22000 ర్యాంక్ సాధించి కరీంనగర్ ప్రతిమ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సాధించింది. ఈ సందర్భంగా విద్యార్థిని సమైక్యను ఆనందిత ఫౌండేషన్ చైర్మన్ లక్ష్మణ్,సభ్యులు



డా. విజయ్,డా. అరవింద్, భీంరావ్,గంగాధర్,అనిల్,తుకెందర్ తదితరులు శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేశారు.

## నిర్మల్ జిల్లా ఓబీసీ మోర్చా కన్వీనర్ కు ఎమ్మెల్యే సన్మానం

**భైంసా రూరల్,అక్టోబర్ 17,సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా కన్వీనర్ గా రాచర్ల రవీందర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయనను ముధోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోబీజెపిజిల్లా ఉపాధ్యక్షులు తాలోడ్ శ్రీనివాస్,నాయకులు రాజేశ్వర్ రావు పటేల్, ప్రసాద్ తదితరులు ఉన్నారు.



## ముధోల్ అభివృద్ధికి కృషి చేస్తా
### ....ముధోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్

**ముధోల్:17అక్టోబర్, సూర్య మేజర్ న్యూస్:**

ముధోల్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని ముధోల్



ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. గురువారం నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో షాది ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి హాజరయ్యారు. దీంతో ప్రభుత్వం ద్వారా మంజూరైన 369 షాది ముబారక్, కల్యాణ లక్ష్మీ చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపి ణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమా వేశంలో మాట్లాడుతూ ముధోల్ నియోజకవర్గ ప్రజ లకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఆర్డీవో కోమల్ రెడ్డి, ముధోల్ తహసీల్దార్ అతికొద్దీన్, ఎంపీటీసీ దేవోజీ భూమేష్, సర్పంచ్ వెంకటాపూర్ రాజేందర్,బైంసా కౌన్సిలర్లు, ఆయా మండలాల తహసీల్దార్లు, జెడ్పిటిసిలు,వసంత రమేష్, మాజీ జడ్పీటీసీ లక్ష్మి నర్సా గౌడ్, మండల అధ్యక్షులు కోరి పోతన్న, ముధోల్ ఇంచార్జ్ తాటేవర్ రమేష్, ఆయా గ్రామాల ఎంపిటిసిలు, సర్పంచులు, రెవెన్యూ, అధికారులు, గ్రామ పంచాయతీ సిబ్బంది,నాయకులు లబ్ధిదారులు,తదితరులు పాల్గొన్నారు.

## కోడి పిల్లల పెంపకంలో మేలుకోలు పాటించి అధిక ఆదాయం గడించండి
### - బోథ్ ఎంపీడీవో ధర్మా జీవన్ రెడ్డి

**బోథ్, అక్టోబర్ 17,సూర్య మేజర్ న్యూస్**

ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలు అమలులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా అమలు చేస్తున్న ఇంద్రా మహిళా శక్తి కార్యక్రమాల అమల్లో భాగంగా గురువారం బోథ్ మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో సమాఖ్య అధ్యక్షురాలు కోశాధికారి ప్రమీల మేడి లక్ష్మి సమక్షంలో స్థానిక ఎంపీడీవో ధర్మాజీవన్ రెడ్డిని ముఖ్య అతిథిగా ఆహ్వానించి ఆయన చేతుల మీదుగా 35 మంది మహిళా సంఘ లబ్ధిదారులకు పౌల్ట్రీ కోడి పిల్లలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో ధర్మాజీవన్ రెడ్డి మాట్లాడుతూ అధిక ఆదాయాన్ని పెంపొందించుకోవాలని మహిళల్ని కోరారు. పౌల్ట్రీ పిల్లలు పెంపకం ద్వారా 90 రోజులు అనంతరం 125 రూపాయలు ఉన్న కోడి పిల్ల 90 రోజుల అనంతరం 700 వరకు ధర పలుకుతుందని అన్నారు. కోడి పిల్లలు చిన్నవిగా ఉన్నప్పుడు మంచి వెలుతురు చల్లటి గాలి సరియైన స్థలంలో పిల్లులు పాములు నుంచి రక్షణ కల్పించి పెంపకం చేపడితే అధిక లాభాలు పొందవచ్చు అని అన్నారు. కోడి పిల్లలకు వచ్చి చిన్న చిన్న వ్యాధులను ముందు జాగ్రత్తగా పసిగట్టి వాటికి మందును వేసే విధంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని అన్నారు. సోనాలిక కోడి పిల్లలు సంవత్సరానికి ?200 నుంచి 240 గుడ్లు పెడుతుందని అన్నారు. మహిళలు ఈ మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని మహిళల్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఎపిఓ జగదీ రావు ఏపీఎం మాధవ్ మండల సమాఖ్య కార్యదర్శి కోశాధికారిలు ప్రమీల మేడి లక్ష్మి గ్రామ సంఘాల అధ్యక్షులు శోభ సీసీలు సంజీవ్ ఎం గంగాధర్ బి గంగాధర్ సుభద్ర విజయలక్ష్మి పోసాని అలియాస్ మహేశ్వరి లక్ష్మయ్య వివో ఏలు స్వప్న బిట్లింగ్ లక్ష్మి రంజిత్ మనోహర్ నిరంజన సంగీత రాజశ్రీ సవిత నాగరాణి సర్వేశ్వర అశోక్ పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వాల్మీకి జయంతి

**ముధోల్,17అక్టోబర్, సూర్య. మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన ముధోల్ లో గురువారం వాల్మీకి మహర్షి



జయంతి వేడుకలను ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించా రు. ఈ సందర్భంగా పలువురు మాట్లా డుతూ..వాల్మీకి మహర్షి జీవిత చరిత్ర ను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవా లన్నారు. వాల్మీకి సామాన్య వ్యక్తిగా జీవించి బోయవాణిగా జీవితం గడిపి సప్తఋషులు బోధనల ద్వారా మహ ర్షిగా మారి అద్భుతమైన రామాయ ణాన్ని రచించిన గొప్ప వ్యక్తి కొని యా డారు. ఈ కార్యక్రమంలో నాయ కులు రోళ్ల రమేష్, తాటివార్ రమే ష్,జంబు ల సాయి ప్రసాద్,ముదిరాజ్ సంఘనా యకులు కోరి పోతన్న, వరగంటి జీవన్, విష్ణు, సాయి,గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## నీళ్ల బకెట్ లో పడి బాలుడు మృతి

**వాంకిడి అక్టోబర్ 17.సూర్య మేజర్ న్యూస్**

ఆడుకుంటూ ప్రమాదవశాత్తు నీళ్ల బకెట్లో పడి ఒక 10 నెలల బాలుడు మృతి చెందిన విషాదకర ఘటన మండలంలోని తేజాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. ఏఎస్ఐ పోశెట్టి తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని తేజపూర్ గ్రామానికి చెందిన సునీత, గిర్మాజీ దంపతులకు ఇద్దరు కూతుళ్లు ఒక కుమారుడు చౌదరి తన్వీర్ (10 నెలల) సంతానం కలరు. గురువారం బాలుడు తండ్రి పోలం పనులకు వెళ్లగా తల్లి ఇంటి వద్దనే వేరే పనులు చేసుకుంటూ ఉన్నది. ఈ క్రమంలోనే ఆ బాలుడు ఆడుకుంటూ బాత్రూం వైపుకు వెళ్ళాడు. ఆడుకుంటున్న సమయంలో నీళ్లతో నిండి ఉన్న బకెట్లో ప్రమాదవశాత్తు పడిపోయాడు. కొద్దిసేపటి తర్వాత తల్లి గమనించి స్థానికుల సాయంతో ఆసిఫాబాద్ ఆసుపత్రికి తరలించగా బాలుడు అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. పసి బాలుడి మరణంతో గ్రామంలో విషాదఛాయలు అనుముకున్నాయి. కుటుంబ సభ్యులకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఏఎస్ఐ తెలిపారు.

## లేగ దూడను కాపాడిన యువకుడు



**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**

ఖానాపూర్ పట్టణంలో సదరమాట్ కాలువ లో పడి కాలువలో కొట్టుకు వస్తున్న లేగ దూడను అటుగా వెళ్తున్న మామిడాల రాజ శేఖర్, ఆడేపు అక్షయ్ చూసి మిత్రుడు మురళీ కి తెలుపగా స్పందించిన యువకుడు వెంటనే కాల్వలోకి దూకి కొట్టుకు వెళ్తున్న లేగ దూడను గట్టు పైకి ఎక్కించి లేగ దూడ ప్రాణాల్ని కాపాడడు. దీంతో ఈ విషయాన్ని తెలుసుకున్న స్థానికులు మురళీ నీ అభినందించారు.

## శ్రీరాంపూర్ సిఐ గా బాధ్యతలు స్వీకరించిన డి వేణు చందర్

**శ్రీరాంపూర్, అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్:**




రాజన్న సిరిసిల్ల సీసీఎస్ నుంచి శ్రీరాంపూర్ సీఐ గురువారం బాధ్యతలు స్వీకరించిన డి వేణు చందర్.

## పదోన్నతి పొందిన ఉపాధ్యాయునికి ఘనంగా సన్మానం

**భైంసా టౌన్,అక్టోబర్ 17,సూర్య మేజర్ న్యూస్**

గుండెరావు పుండాలిక్ ఎస్జిటి నుండి స్కూల్ అసిస్టెంట్‌గా కోతల్గాం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు పదోన్నతిపై వచ్చిన




సందర్భంగా ఆయనను ఆనందిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ వాడేకర్ లక్ష్మణ్ శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## పల్సిలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

**కుబీర్,అక్టోబర్ 17,సూర్య మేజర్ న్యూస్**

కుబీర్ మండలం పల్సి గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుబీర్ మండల మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ డాక్టర్ రాజన్న మాట్లాడుతూ రామాయణ కావ్యా రచనతో




ఆధ్యాంతం మానవులందరినీ ఆధ్యాత్మిక మార్గంలో నడిచేలాగా చేసిన గొప్ప మానవతావాది వాల్మీకి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముదిరాజు సంఘం అధ్యక్షులు దేవరీ రమేష్,సంఘం సభ్యులు బల్ల రాములు,వడ్ల చిన్ను సార్,భూమన్న,బర్ల దత్తాత్రి తదితరులు ఉన్నారు.

## ఘనంగా వేంకటేశ్వర స్వామి జాతర, రథోత్సవం

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**

ఖానాపూర్ మండలంలోని సుర్జాపూర్ గ్రామంలోని వేంకటేశ్వర స్వామి ఆలయ జాతరకి భక్తులు భారీగా తరలి వచ్చారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు ఆలయాన్ని సుందరంగా తీర్చి దిద్దడమే కాకుండా వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. ఆలయ జాతరను పురస్కరించుకుని స్వామి వారిని ఆలయ అర్చకులు చక్కగా అలంకరించారు. అనంతరం రథోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమలలో అర్చకులు అనీష్ తో పాటు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.





సూర్య

శుక్రవారం 18 అక్టోబర్ 2024

## పశువులకు ఉచిత టీకాలు

**కాసిపేట, అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలంలోని ధర్మారావు పేట గ్రామంలో పశువులకు ఉచిత గాలికుంటు నివారణ టీకాలు వేశారు. మండల పశు వైద్యాధికారి సరిత మాట్లాడుతూ ధర్మారావు పేట గ్రామంలో 350



అవులకు, 460 గేదెలకు టీకాలు వేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో జెవిఓ సంతోష్, సిబ్బంది రవీందర్,సాయి,సందీప్,నారాయణ పాల్గొన్నారు.

## తోకల రమేష్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

**బెల్లంపల్లి, అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి మండలంలోని ఆకెనపల్లి గ్రామంలోని పార్టీ సీనియర్ నాయకులు తోకల రమేష్ చిన్న కుమారుడు తోకల ప్రదీప్ మొన్న జరిగిన బెల్లంపల్లి హైవే రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి



కుటుంబ సభ్యులను బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి వైస్ చైర్మన్ తొంగల సత్యానారాయణ, నియోజకవర్గ అధికార ప్రతినిధి కొమ్మెర లక్ష్మణ్, పార్టీ మండల్ అధ్యక్షులు సింగం గణేష్ గౌడ్, పొట్లపల్లి అజిత్ రావ్ ,పాయవేణి మల్లేష్,ఉప సర్పంచ్ ఆగిడి వెంకటేష్, కాంపెల్లి విశాల్, పంతంగి సంతోష్, రెడ్డి పోశం మరియు స్థానిక ఆకెనపల్లి స్థానిక బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం పెండింగ్ వేతనాలను విడుదల చేయాలి - అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించిన యాజమాన్యాలు

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**

పెండింగ్ స్కాలర్షిప్ లు విడుదల చేయాలని కోరుతూ తెలంగాణ ప్రయివేటు డిగ్రీ, పీజీ కళాశాల ల యాజమాన్య సంఘాల పిలుపు మేరకు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి ఖానాపూర్ పట్టణంలోని కళాశాల వారు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు రోజులుగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్న ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు చూస్తుందని అన్నారు. అందుకే ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఈరోజు అంబేద్కర్ విగ్రహానికి ఖానాపూర్ మండలంలోని డిగ్రీ కలశాలల యాజమాన్యాలు వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది అని అన్నారు. మూడేళ్లుగా రావల్సిన ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ స్కాలర్షిప్ లు పెండింగ్లో ఉండడంతో అధ్యాపకుల వేతనాలు, భవనాల అద్దెలు, కళాశాల నిర్వహణ భారంగా ఉందని అన్నారు. దీనివలన కళాశాలల యాజమాన్యాలు, విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వేతనాలను విడుదల చేయాలన్నారు. ఇందులో కేవీఆర్, ఎస్ఆర్, ఏఆర్ఎస్, వాగ్దేవి డిగ్రీ కళాశాల యాజమాన్యం, సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.




## కోమురం భీం ను ఆదర్శంగా తీసుకోవాలి

**గుడిహత్నూర్:అక్టోబర్ 17, మేజర్ సూర్య న్యూస్:**

ఆదివాసీలు తమ హక్కుల సాధన కోసం కొమురం భీమ్ పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని పోరాడాలని తెలంగాణ ఆదివాసి సెన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కోవదౌలత్ రావ్ మొకాశి పిలుపునిచ్చారు గురువారం మండల మండల కేంద్రం తో పాటు ఆయా గ్రామాలలో కోమురం భీం వర్ధంతి నిర్వహించారు మండలంలోని మాన్నాపూర్ నుండి ఆదివాసి సంస్కృతి సంప్రదాయాల ప్రకారం పూజ సామాగ్రితో పాదయాత్రగా మండల కేంద్రంలోఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని కుమురం భీం వద్ద తరలివచ్చారు కొమరం భీం విగ్రహానికి పాలభిషేకం చేసి ఆదివాసి సంస్కృతి సంప్రదాయాల ప్రకారం జెండా ఆవిష్కరించి కోమురం భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు కోవా దౌవలరావ్ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి ఇంత కాలమైనా ఆదివాసీల బతుకులు మాత్రం మారలేదన్నారు.ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన హక్కులు కాలరాయబడుతున్నాయన్నారు ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేందోర్ చలపతి,ఆదివాసి సేన జిల్లా అధ్యక్షుడు రాయిసీడంజంగుపటేల్, బిజెపి జిల్లా అధ్యక్షుడు బ్రహ్మానంద్ తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు కోవా భగవాన్,సార్ మేడి పేందోర్ జైరాం, ఆదివాసి సేన మండల అధ్యక్షుడు సేద్మకి భీంరావ్, బీజేపీ మండల అధ్యక్షుడు కేంద్రే శివా, తోటి సేవా సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి పేందోర్ జగన్,ఆదివాసి నాయకులు ఉయికలక్ష్మణ్, మేస్రం నాగనాథ్, కోవ జాలీం, తోడషం భూమ పటేల్, అత్రం భీంరావ్, విశ్వనాథ్ నాందేవ్ మర్సకోల నగేష్ సలాం జాకు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కూరగాయల సముదాయానికి మాజీ ఎమ్మెల్యే గుండా మల్లేష్ పేరు నామకరణం చేయాలి

**బెల్లంపల్లి, అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణంలో నూతనంగా నిర్మించిన కూరగాయల సముదాయానికి దివంగత మాజీ ఎమ్మెల్యే గుండా మల్లేష్ పేరు నామకరణం చేయాలని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో గురువారం రోజున బెల్లంపల్లి సబ్ కలెక్టర్, ఎమ్మార్వో మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్ పర్సన్ లకు మెమోరాండంలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ పార్టీ కార్యదర్శి ఆడెపు రాజమౌళి, రాష్ట్ర మహిళా సమాఖ్య నాయకురాలు గుండా సరోజ, రాష్ట్ర సమితి సభ్యులు బొల్లం పూర్ణిమ, మంచిర్యాల జిల్లా కార్యవర్గ సభ్యులు చిప్ప నరసయ్య, దాగం మల్లేష్ బెల్లంపల్లి మండల కార్యదర్శి, బొంతల లక్ష్మీనారాయణ జిల్లా సమితి సభ్యులు అక్క పెల్లి బాపు, గుండా చంద్రమాణిక్యం, మేకల రాజేశం పట్టణ పార్టీ సహాయ కార్యదర్శి, కొంకుల రాజేష్ పట్టణ కోశాధికారి, మంతెన రమేష్ పట్టణ కార్యవర్గ సభ్యులు, రత్నం రాజం, బొంకూర్ రామచందర్, బొల్లం తిలకంబెడ్కర్, పుట్ట శ్రీనివాస్ నాయకులు రత్నం ఐలయ్య, రాయమల్లు పాల్గొన్నారు.

## అధిక సాంద్రత పత్తిలో క్షేత్ర దినోత్సవం

**కాసిపేట, అక్టోబర్ 17, సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలంలోని సంద్రల్ పహాడ్ గ్రామంలో గురువారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం వారి కృషి విజ్ఞాన కేంద్రం బెల్లంపల్లి, జాతీయ పత్తి పరిశోధన సంస్థ నాగపూర్ సంయుక్తంగా అధిక సాంద్రత పత్తిలో క్షేత్ర



దినోత్సవంతో పాటు రైతు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం, బెల్లంపల్లి ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా. కోట శివకృష్ణ మాట్లాడుతూ,జాతీయ ప్రత్తి పరిశోధనా సంస్థ నాగపూర్, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు సంయుక్తంగా జాతీయ ఆహార భద్రత మిషన్ క్రింద ఉత్తమ పద్ధతుల ద్వారా ప్రత్తి ఉత్పాదకతను పెంచేలా మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా 187 ఎకరాలలో రైతు క్షేత్రాలలో ప్రదర్శనలను నిర్వహిస్తున్నామని, దానిలో భాగంగా కాసిపేట మండల పరిధిలోని సంద్రలపాడు గ్రామంలో అధిక సాంద్రత పద్ధతిలో ప్రత్తి సాగుచేస్తున్న మర్క మహేష్ క్షేత్రంలో క్షేత్ర దినోత్సవాన్ని నిర్వహించి సాగులో చేపట్టవలసిన సమగ్ర యాజమాన్య పద్ధతులపైన శిక్షణా కార్యక్రమాన్ని కూడా నిర్వహించడం జరిగిందని తెలియచేశారు. అంతేగాక రైతు అనుభవాలను తోటి రైతులకు ప్రత్యక్షంగా చూపించటం ద్వారా వచ్చే వానాకాలంలో అధిక సాంద్రత ప్రత్తి సాగు మరింత పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డా. సునీల్ మహాజన్ మాట్లాడుతూ, అధిక సాంద్రత ప్రత్తి సాగు ప్రాముఖ్యత గురించి, నేలల రకాలు, విత్తన ఎంపిక, సమగ్ర కలుపు, పోషక, చీడపీడల యాజమాన్యం పైన రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. ఇంకా నత్రజని సంబంధిత ఎరువుల వాడకం, తొలి దశలో ఆశించే రసం పీల్చే పురుగుల యాజమాన్యం, గులాబీ రంగు పురుగు నివారణకు నాలుగు అంచెలలో చేపట్టవలసిన యాజమాన్య పద్ధతుల పైన, ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో ప్రత్తి పంటను ఆశిస్తున్న కాయకుళ్ళు, ఆకుమచ్చ తెగుళ్ల పైన రైతులకు అవగాహన కల్పించారు. అంతేగాక అధిక సాంద్రత ప్రత్తిసాగు చేపట్టిన రైతు అనుభవాలను, సాగులో తలెత్తిన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా వ్యవసాయ అధికారిని కల్పన మాట్లాడుతూ, అధిక సాంద్రత ప్రత్తి సాగులో చేపట్టవలసిన పోషక యాజమాన్యం పైన, చీడ పీడల యాజమాన్యం పైన అవగాహన పెంచుకోవాలని సూచించారు.కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం బెల్లంపల్లి శాస్త్రవేత్తలు డా. తిరుపతి, నాగరాజు, బెల్లంపల్లి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు రాజ నరేందర్, మండల వ్యవసాయ అధికారి ప్రభాకర్, జాతీయ ప్రత్తి పరిశోధనా స్థానం , నాగపూర్ ఏసిటిఓ సోలానే, కృషి విజ్ఞాన కేంద్రం బెల్లంపల్లి యంగ్ ప్రొఫెషనల్స్ డా. ప్రియాంక, అనిల్, శైలజ, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసుల అస్తిత్వానికి భీమ్ పోరాటం నాంది - రాష్ట్ర మంత్రి సీతక్క

కెరమెరి, సూర్య మేజర్ న్యూస్:ఆదివాసుల అస్తిత్వం నిలబడడానికి కొమరం భీం పోరాటం నాందిగా నిలిచిందని వారి అభివృద్ధి కోసం ప్రస్తుత ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి జిల్లా ఇన్చార్జి మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) పునరుద్ఘాటించారు. జిల్లాలోని జోడేఘాట్ లో ఐటీడీఏ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కోవలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన కొమురం భీం 84వ వర్ధంతి వేడుకలకు ఎంపీ గెడం నగేష్, జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఐటిడిఏ పిఓ కుష్బూ గుప్త, అదనపు కలెక్టర్ దీపక్ తివారి, రామగుండం సిపి శ్రీనివాస్, జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు, ఉత్సవ కమిటీ చైర్మన్ పెందూర్ రాజేశ్వర్, కొమరం భీమ్ మనుమడు సోనేరావు, ఉమ్మడి జిల్లాలోని వివిధ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు కోవలక్ష్మి, హరీష్ బాబు, ప్రేమ్ సాగర్ రావు, వెద్మ బొజ్జు, డిసిసి అధ్యక్షుడు విశ్వప్రసాద్, కరీంనగర్ గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేష్ లతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా కొమరం భీమ్ విగ్రహానికి నివాళులు అర్పించి, అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ కొమరం భీమ్, బీర్సా ముండా, సమ్మక్క సారక్క లాంటి మహనీయుల ఎన్నో పోరాటాలు చేసారని, భీమ్ పోరాటంతో హైమన్ డార్ఫ్ ఆధ్వర్యంలో వేసిన కమిటీ తో 5వ షెడ్యూల్, 1/70 చట్టం ఐటిడిఏ ఏర్పాటు, పిసా రూపకల్పన లాంటి వాటికి నాందిగా నిలిచాయని అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జిల్లాలో 1,64,000 ఎకరాల భూమికి సంబంధించిన ఆదివాసులకు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు అందజేశామని గుర్తు చేశారు. ఆదివాసీలు సాగు చేసుకుంటున్న భూములపై అటవీ అధికారులు అత్యుత్సాహం ప్రదర్శించ వద్దని తెలిపారు. అత్యుత్సాహం వద్దు వారికి అవగాహన కల్పించడమే ముద్దు అనే సూత్రం ఆధారంగా ముందుకు పోవాలన్నారు. అటవీ అధికారులు తమ పరిధి దాటితే సహించేది లేదని హెచ్చరించారు. అటవీ రక్షణలో ఆదివాసీల సహాయం కోసం గతంలో విఎస్ఎస్ లు ఏర్పాటు చేశామని సమన్వయంతో అధికారులు ముందుకు సాగాలన్నారు. జోడేఘాట్ ప్రాంతాన్ని మహా పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దడానికి ప్రణాళిక రూపొందించినట్లు వెల్లడించారు. దీనికోసం తక్షణమే 6 కోట్ల నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. అద కొమురం భీం ప్రాజెక్టు మరమ్మత్తులు చేయడంతో పాటు పర్యాటకంగా అభివృద్ధి చేస్తామన్నారు. జోడేఘాట్ పరిధిలోని 12 పోరు గ్రామాలకు ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తామన్నారు. గిరిజన సలహా కమిటీ ఏర్పాటు చేశామని త్వరలోనే సమావేశం నిర్వహించి సమస్యలు కొలిక్కి తెచ్చేలా కృషి చేస్తామన్నారు. గతంలో ఉన్న ప్రభుత్వం ఐటిడిఏ లను పట్టించుకోలేదని వాటి బలోపేతానికి ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. కొమురం భీం చేసిన పోరాటం అస్తిత్వం కోసమేనని అటువంటి అస్తిత్వాన్ని నిలపడానికి అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఉట్నూర్ కేంద్రంగా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు దీనిని వినియోగించుకోవాలని వివరించారు. కుల గణనలో ఆదివాసీల 9 తెగలు తమ పూర్తి వివరాలను అధికారులకు అందజేయాలని కోయ తెగకు సంబంధించి సర్టిఫికెట్ల జారీలో ఎదురవుతున్న సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.